

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

సోమవారం 18, ఆగస్టు 2025 పేజీలు - 8




### ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నిర్మాణాని కై

## ప్రభుత్వ భూముల పరిశీలన

### – భూములను పరిశీలించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నిర్మాణానికి నియోజకవర్గ పరిధిలోని పాలకవీడు మండలం గుండ్లపహడ్ పరిధిలో, హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలో సర్వేనంబర్ 1041 ప్రభుత్వ భూములు అనువుగా ఉంటాయని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నియోజకవర్గంలో ప్రభుత్వ వ్యవసాయ కళాశాల నిర్మాణాని కై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటి అధికారులతో కలసి పాలకవీడు మండలం గుండ్లపహడ్ రెవిన్యూ పరిధిలో ప్రభుత్వ భూములను, హుజూర్‌నగర్ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1041లో ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ భూములకు రోడ్డు సౌకర్యం ఉందని, సాగుచేయుటకు భూములు అనువుగా ఉన్నాయని, నాగార్జునసాగర్ ఎడమకాల్వ ద్వారా సాగునీరు సైతం అందుతుందని వ్యవసాయ విశ్వవిదాలయం అధికారులకు వివరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ వైస్ ఛాన్సలర్ జానయ్య, డీన్ ఝాన్సీరాణి, డిఎస్‌ఏ వేణుగోపాల్‌రెడ్డి, లింగయ్య, జిల్లా ఎస్సీ కె.నరసింహా, ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, తహసీల్దార్‌లు కమలాకర్, నాగార్జునరెడ్డి, ఏవో కళ్యాణచక్రవర్తి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలో ఆదివారం జరిగిన పెద్ద ముత్యాలమ్మ జాతరలో భాగంగా ముత్యాలమ్మ తల్లిని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



**ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో చిలుముల నరేందర్ ర్రాష్టస్థాయి అవార్డు గెలుచుకున్నారు ఈనెల 19వ హైదరాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్లో జరిగే కార్యక్రమంలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నారు**

### అనారోగ్యంతో మరణించిన పోలీస్

## జాగిలంకి ఘనంగా అంతిమ వీడ్కోలు



**నల్గొండ జిల్లా బ్యూరో**

నేర పరిశోధనలో సాటి లేని జాగిలం, వాసన పసిగట్టిందంటే వదిలి పెట్టని నైజం అనేక కీలక కేసులలో నేరస్థులను డిటెక్ట్ చేసి పోలీస్ శాఖకు వెన్ను దన్నుగా నిలిచి దాదాపు 12 సంవత్సరాల కాలం పాటు విధి నిర్వహణలో విశేష సేవలు అందించి అనారోగ్య కారణంగా ఆదివారం మరణించడం చాలా బాధాకరం అని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ జాగిలం పింకీ అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచింది. 2014 సంవత్సరంలో ఐఐటీ మొయినాబాద్ లో 9 నెలల పాటు డాగ్ హ్యాండ్లర్ నాగరాజుతో పాటు శిక్షణ పొంది శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది.

**పింకీ సాధించిన ఘనతలు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విధినిర్వహణలో భాగంగా నల్లగొండ 1 టౌన్ పరిదిలో బొట్టుగూడలో ఒక వ్యక్తిని ముక్కలు ముక్కలుగా చేసి పలు చౌరస్తాలలో తల మొండెం వేరు చేసిన సంచలన హత్య కేసులో కీలకమైన పాత్ర పోషించింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన 1కోటి 40 లక్షల రూపాయల చోరీ కేసులో గంటల వ్యవధిలో నిందితుల జాడలను తెలిపింది. గుండాల మండలంలోని వంగాల గ్రామంలో ఒక వ్యక్తిని చంపి బావిలో పడవేసిన వారం రోజుల తరువాత విషయం తెలుసుకున్న తరువాత ఈ డాగ్‌తో అన్వేషణ చేస్తే నిందితుల ఇండ్లలోకి వెళ్లి పసిగట్టింది. ఇలా పింకీ విధినిర్వహణలో చేసిన సేవలు మరువలేనివి. విధి నిర్వహణలో అనేక సేవలు అందించిన పింకీ జాగీలం భౌతిక కాయానికి జిల్లా ఎస్పీ సూచనల మేరకు అడిషనల్ ఎస్పి రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించి అధికార లాంఛనాల తో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, ఆర్.యస్.ఐ రాజీవ్, డాగ్ హ్యాండ్లర్ నాగరాజు డాగ్ స్క్వాడ్ సిబ్బంది కరుణాకర్, సంపత్, సతీష్, గోపాల్, మహేంద్ర, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయంలో విశేష పూజలు

### యాదాద్రిలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. ఆదివారం సెలవు రోజు కావడంతో అధిక సంఖ్యలో స్వామి వారి భక్తులు ఆలయానికి విచ్చేశారు.దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొంది. స్వామి వారి దర్శనానికి దాదాపు రెండు గంట సమయం పడుతుంది. ఆర్జిత సేవలు, నిత్యా పూజల్లో పాల్గొని భక్తులు మొక్కులు తీర్చుకుంటున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. నిత్యా కల్యాణం, లడ్డు ప్రసాదం కౌంటర్లు, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద కల్యాణ కట్ట, పుష్కరిణి, వాహనాల పార్కింగ్ వద్ద భక్తుల సందడి కనిపించింది. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 58,05,696. ఆదివారం శ్రీ స్వామి వారిని సురేంద్రమోహన్ ఐఏఎస్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ తెలంగాణ దర్శించుకున్నారు. వీరికి కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో దర్శనం ఏర్పాట్లు గావింపబడినవి. వేద మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ అధికారులు శ్రీ స్వామి వారి లడ్డు ప్రసాదము అందజేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతిని జయప్రదం చేయండి

## కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధానకార్యదర్శి మడ్డి అంజిబాబుగౌడ్

పెన్‌పహడ్, మేజర్‌న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న పూర్వపు వరంగల్ జిల్లా ప్రస్తుత జనగాం జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాష్ పురం గ్రామంలో జన్మించాడు. తల్లిదండ్రులు నాశగోని సర్వమ్మ,ధర్మన్న చుట్టుపక్కల గ్రామస్తులు గౌరవంతో దొరన్న దొర అనేవారు తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు సర్వమ్మ అతడి తల్లి అందరూ అతన్ని పాపడు అని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు అతను శివుని కూడా ఆరాధించేవాడు తల్లి కోరిక మేరకు గౌడవృత్తి స్వీకరించేవాడు. దూళిమెట్ట శాసనం ప్రకారం ఆగస్టు 18.1650 నాడు పాపన్న వరంగల్ జిల్లాలో గౌడ కులంలో జన్మించాడు గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి దూళిమిట్ట వీరగల్లు శాసనంలో ఇలా ఉంది. బండిపోత గౌడ షాపూర్ కిల్లా పులి గౌడ రోడ్డి షబ్బరాయుడు పొదరు పాపడు బాల్యంలో పశువులు కాస్తూ ఆనాటి సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు గమనించేవాడు. తల్లి సర్వమకు ఒక కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పాపన్న వంశం శైవమతస్తులై (శివభక్తులు) (గౌడ్ కులం వారు అందరు కూడా) నిత్యం పూజలు సంప్రదాయాలను తరాలుగా వస్తున్న సంప్రదాయ జీవితాన్ని యుక్త వయసు వచ్చేనాటికి క్రమక్రమంగా వ్యతిరేకించాడు ఇతర కులాల వారితో తిరిగేవాడు వీరిలో చాకలి సర్వన్న మంగళి మాసన్న కుమ్మరి గోవిందు జక్కుల పెరుమాలు దూదేకుల పీరు కొత్వాల మీరా సాహెబ్ పాపన్న ప్రధాన అనుచరులు తల్లి సర్వమ్మ కోరికతో తాడి చెట్లుఎక్కి (కలాలి) కల్లు గీయడం కులం పని చేయడం స్నేహితులు పాపయ్య కల్లు తాగడం లోకం తీరు చుట్టుపక్కల జరుగుచున్న విషయాల గురించి చర్చలు గంటల తరబడి మాట్లాడుకునేవారు. హైదరాబాదులో తురుష్క ఆగడాలు 16వ శతాబ్దంలో బహుమని సుల్తాన్ నెట్ ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది గోల్కొండ కుతుబ్ షాహీ రాజవంశం నియంత్రణలోకి వచ్చింది. వారు పాలించటానికి చాలా తేలికైన ప్రాంతాన్ని వారసత్వంగా పొందారు. తురస్క సైనికులు భూమి పన్నుల (రకాలు శిస్తు) వసూలు విధానంతో ప్రజలను చాలా హింసాత్మకంగా ఇబ్బందులకు గురిచేస్తూ పీడించి రకరకాల పేర్లతో శిస్తులు వసూలు చేసేవారు కులాల మతాల పేర్లతో కూడా శిస్తులు వసూలు చేసేవారు, అలాగే గౌడ కులం వారికి తాటి చెట్టుకు పన్నువేశారు తురష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్లే దారిలో పాపన్న కల్లు అమ్ముకునే మండవాల్లో



తురష్క సైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళనగా నవ్వుకుంటూ వెళ్లేవారు, రెండు మూడు సార్లు అలాగే జరిగింది.

### మొదటి తిరుగుబాటు

తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని కల్లు తాగి డబ్బులు ఇవ్వకున్నా పాపన్న పెద్దగా పట్టించుకునే వాడు కాదు, తురుష్క సైనికులు నా వద్ద కల్లు తాగుతున్నారు రాజు సైనికులు అంటే చాలా గౌరవనీయులు అయినా సైనికులు రాజుగారికి శిస్తులు లెక్క అప్పగించాలి కదా ! కల్లుకు డబ్బులు ఇచ్చిన లెక్క తగ్గును కదా పోనీలే అనుకునేవాడు ఒకరోజు సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్లిపోవుటకు సిద్ధం అవుతుండగా కల్లు మండవాకు వస్తున్న పాపన్న స్నేహితుడు ఒకరు ధనరాసులో ఉన్న కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధమయ్యారు అని సరసంగా అన్నాడు. అందుకు తురుష్క సైనికులు ఒకడు కోపంతో పాపన్న స్నేహితుని తనుటకు కాలు ఎత్తాడు అది చూసి ఆ క్షణంలో కోపోద్రికుడైన పాపన్న తన వద్ద కలుగీయడానికి ఉపయోగించు గీత కత్తి మారు కత్తిలో ఒకదానితో ప్రాణ స్నేహితుని తన్నుటకు కాల్ ఎత్తిన సైనికుడు మెడ నరికాడు. దాంతో మిగతా సైనికులు పాపన్న మీదికి యుద్ధానికి రావడంతో ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించాడు ఇక అక్కడ మిగిలింది పాపన్న ప్రాణ స్నేహితులు సైనికుల గుర్రాలు వసూలు చేసిన రాజు గారి ధనరాసులు మాత్రమే పేదవారిని పీడించి వసూలు చేసిన డబ్బులు వారికి ఉపయోగపడాలి అంటూ పాపన్న స్నేహితులతో గుర్రాలతో డబ్బులతో ఇంటికి చేరాడు. తురష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు. అప్పటినుండి తురష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకుని వెళ్లే దారిలో పాపన్న అతని స్నేహితులతో కలిసి తిరుగుబాటుకు ప్రారంభించాడు అలా మొదలైన తిరుగుబాటుతో ఆయుధాలు గుర్రాలు డబ్బులు కూడా సమకూర్చుకున్నాడు యుద్ధ విద్యలు నేర్చుకున్నాడు పేదవారికి డబ్బులు సాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమోగింది గ్రామాల్లోని యువకులు పాపన్న వద్ద సైనికులుగా చేరారు వారికి యుద్ధ విద్యలు నేర్పించి అతి తొందర్లోనే 3000 మందిని సొంతంగా సైనికులుగా సమకూర్చుకున్నాడు వారి దాడుల వల్ల కలిగే నష్టం కారణంగా వారిని స్థానిక జమీందారులు వంశపరంశ అధిపతులు భూస్వాములు పౌజ్ దారులు తరిమికొట్టారు.

### భువనగిరి కోట పై తిరుగుబాటు

తెలంగాణలో మొగలు రాజు అప్పటి పాలకుల అంతకంతకు పెరుగుతున్న ముస్లింల అధిపత్యాన్ని అంతం చేయాలని తాబేదారులు జమినుదారులు జాగిర్దారులు ధరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగు వారి జెండాను ఎగిరివేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు అయితే పాపనకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కానీ ధనం కానీ అధికారం కానీ లేవు గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యంపై దాడి చేసి తన సొంత ఊరు కిలాష్పూర్ ని రాజధానిగా చేసుకొని 1675లో సర్వాయిపేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు అతన్ని తరపున పోరాటానికి గెరిల్లా సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10000 నుండి 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం పాపన్న చత్రపతి శివాజీకి సమకాలికుడు శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడో పాపన కూడా తెలంగాణలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు 1687 నుండి 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనులకు తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు ఒక సామాన్య వ్యక్తి శత్రు దుర్భద్యమైన కోటాలను వశపరచుకోవడం అతని ఊహానికి నిదర్శనం సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటాలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నాడు అతని ఆలోచనను బెంబిలెత్తిన భూస్వాములు మొగలాయి తొత్తులైన నిజాములు కుట్రలు అన్ని సైన్యాన్ని బరినపరిచారు 1700 నుండి 1705 మధ్యకాలంలో కిలాష్ పురంలో మరొక దుర్గం నిర్మించాడు ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులు సమర్ఛ్ కొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీన పరుచుకొని ఏ నెలల పాటు అధికారం చలాయించాడు తెలంగాణలో మొదలై విస్తారణను తొలిసారి అడ్డుకున్నది సర్వే పాపని అతని సామ్రాజ్యం తాటికొండ కొలనపాక చేర్యాల నుండి కరీంనగర్ జిల్లాలోని హుస్నేన్బాద్ హుజురాబాద్ వరకు విస్తరించింది పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు ఆమె భువనగిరి కోట పౌజదార్ (మిలిటరీ గవర్నర్) సోదరి భువనగిరి కోటను రాజధానిగా చేసుకుని అతను 30 సంవత్సరాలు పరిపాలించాడు జానపద కళాకారులు తరతరాలుగా మూడు నాలుగు వందల ఏళ గడిచిన జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడుతారు. జానపద భాష శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోని చాలా సాక్షులు స్వీకరించబడ్డాయి పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టాలన్నీ తెలుసు అందుకే పాపన్న రాజ్యంలో పనులు లేవు ఖజానా కొరకు అతను జమీందారు సుబేదార్లపై తన గొర్రెల సైన్యంతో దాడి చేయించేవాడు పాపన్న అనేక ప్రజా మోద యోగమైన పనులు చేశాడు. అతని రాజ్యంలో సామాజిక న్యాయం పాటించేవాడు తాటికొండలో చెక్ డాం నిర్మించాడు అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజరాబాద్‌లో ఎల్లమ్మ గుడి కట్టించాడు అది రూపం మారిన నేటికీ ఆలనే ఉన్నది 1708 ఏప్రిల్ 1లో వరంగల్ కోటపై దాడి చేశారు అయితే ఈ దాడిలో పాపన్న పట్టుబడ్డాడు శత్రువు చేతిలో చావడం ఇష్టం లేని పాపన్న తన బాకుతోనే గుండెల్లో పొర్చుకొని చనిపోయాడు 1710లో పాపన్న తలని గోల్కొండ కోట ముఖ ద్వారానికి వెళ్లడ తీశారు. పోరాడే యోధునికి ఇవే మావిప్లవ నివాళి.

# బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీట్ పై భహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధం

## బీబీనగర్ పట్టణానికి 3 కోట్ల 30లక్షలు మంజూరు చేసిన ఘనత కుంభందే

## 10 ఏండ్లు పాలించిన బీఆర్ఎస్ అభివృద్ధిలో శూన్యం

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్

బీబీనగర్,మేజర్,న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన చార్జిషీట్‌పై భహిరంగ చర్చకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని దమ్ముంటే చర్చకు రావాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్ సవాల్ విసిరారు. ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టేందుకే ఆడుతున్న చార్జిషీట్ డ్రామా అన్నారు.మురుగునీరు చెరువులో కలవకుండా డ్రైనేజీ డైవర్షన్ కోసం ఇటీవల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చొరవతో కోటి రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని,త్వరలో పనులు ప్రారంభం అవుతున్నాయి కనుక ఈ డ్రామా చేసి మా పోరాటం ఫలితంగానే పనులు ప్రారంభమైందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు ఆడుతున్న నాటకమని ఆరోపించారు.సిగ్గులేని బీఆర్ఎస్ 10 ఏండ్లలో తెలంగాణ ప్రజలకు ఎంచేసిందో చెప్పాలని ప్రశ్నించారు.ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇచ్చారని చెప్పడానికి సిగ్గుపడాలని,నిజమైన నిరుపేదలందరికి పార్టీలకు అతీతంగా అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించామని,పేదలందరు సంతోషంగా ఉన్నారని తెలిపారు.బీఆర్ఎస్ 10 ఏండ్లు అధికారంలో ఉండి 10 ఇండ్లు కూడా కట్టించలేకపోయారని విమర్శించారు.అదేవిధంగా పోచంపల్లి రోడ్డును డబుల్ రోడ్డు చేస్తానని ఎమ్మెల్యే ఎప్పుడు హామీ ఇవ్వలేదని కావాలనే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఎమ్ఎస్ఎన్ కంపెనీ కాలుష్యాని అరికట్టడానికి కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని తెలిపారు.ఎయిమ్స్‌లో స్థానికులకు ఉద్యోగ విషయంలో ఎమ్మెల్యే,ఎంపీ ఎయిమ్స్ అధికారులతో మాట్లాడి స్థానికులకు ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారని,గత బీఆర్ఎస్ స్థానికులను పట్టించుకున్న పాపానపోలేదని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలలోపే ఎవ్వరు ఊహించని విధంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కూమార్ రెడ్డి నియోజకవర్గంలోనే బీబీనగర్ మండలాన్ని మొదటి వరులో ఉంచడానికి కృషి చేస్తున్నారని అన్నారు.పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ అభివృద్ధిలో శూన్యమని అన్నారు.కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని బీఆర్ఎస్ ఇప్పుడికైన బురదజల్లే కార్యక్రమాలు పక్కనబెట్టి పట్టణ అభివృద్ధికి సహకరించాలని పంజాల పెంటయ్య గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పలాంచి శ్రీకాంత్,మాజీ వార్డు సభ్యులు టంటం రఘు,నరేష్,మంగ లింగేష్, యూత్ నాయకులు కాసుల శ్రీకాంత్,పొట్ట శరత్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలి


## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే అయిలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు మండలం గోలనుకొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన చక్రవర్తి, దళిత బహుజన, విప్లవ వీరుడని కొనియాడారు. జనగామ జిల్లా రఘునాథపురం మండలం కిలషాపూర్ గ్రామంలో జన్మించిన సర్ధర్ సర్వాయి పాపన్న ఎలాంటి వారసత్వం, నాయకత్వం లేకున్నా బహుజన చక్రవర్తిగా మొగల్ పాలకుల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచాడన్నారు. బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం వస్తుందని పాపన్న ఆనాడే నిరూపించారు. ప్రజలకు ఎలాంటి పన్నులు వేయకుండా పాలించిన యోధుడు పాపన్న అన్నారు. గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని ఏడూ నెలల పాటు పాలించి తెలంగాణ రాష్ట్ర శివాజీకి వెలుగొందడరాని ఆయన కొనియాడారు. చాకలి సర్సన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమల్లు, దూదేకుల వారితో కలిసి దిరాల గద్దెపైన మెరువుదాడిచేశారన్నారు. 12 మంది తో కలసి 12 వేల సైన్యం తయారుచేసారన్నారు. సర్దార్ సర్వాయిపాపన్న అడుగు జాడల్లో నడిచి వారి ఆశయాలను సాధించాలన్నారు.

# నూతన వధూవరులను ఆశ్వీరదించిన బిఆర్ఎస్ నాయకులు



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుక్కడపు సత్యం కుమారుడు అంజిగౌడ్ వివాహా మహోత్సవంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుక్కడపు గురవయ్య, యామగాని వెంకన్న, మేకపోతుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో మహమ్మదాపురంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించినారు. ప్రపంచ ప్రజాస్వామ్య వ్యవస్థకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తుందిఅని పెన్‌పహాడ్ ఎస్ఐ కస్తాల గోపికృష్ణ అన్నారు. మండల పరిధిలోని మహమ్మదాపురం గ్రామంలోని చౌరస్తాలో సుమారు 9 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శనివారం రాత్రి సాయంత్రం వేలాది మంది ప్రజల సమక్షంలో పెన్‌పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఎస్సై కస్తాల గోపికృష్ణ, మోతే ఎంఈఓ కొండేటి గోపాల్ రావు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన రాజ్యాంగాన్ని రూపొందించే స్థాయికి ఎదిగిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని వారన్నారు. రాజ్యాంగాన్ని రాసి పేదవారి బతుకులు వెలుగులు నింపిన మహనీయుడని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఏర్పాటు కృషిచేసిన కమిటీ సభ్యులకు, దాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి గోపి, కిన్నెర గోపి, కొండేటి సుధాకర్, కొండేటి పవన్, నెమ్మది వీరబాబు, ఉప్పలయ్య, భూక్య సందీప్, నాగయ్య, కొప్పుల నగేష్, కొండేటి ఉప్పలయ్య, మామిడి సైదులు పాల్గొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలితే

# ప్రజలే నీపై రాళ్ళ దాడి చేస్తారు



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై అవాకులు, చవాకులు పేలితే మునుగోడు ప్రజలే నీపై రాళ్ళ దాడి చేస్తారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని కాంగ్రెస్ మండల నాయకులు హెచ్చరించారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ 10 ఎళ్లు అధికారంలో ఉన్న కుసుకూంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు నియోజకవర్గాలనికి ఏమి చేయలేక రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో జరిగన అభివృద్ధిని తానే చేశానిన చెప్పుకోవడం హాస్యాస్పందగా ఉందన్నారు. మునుగోడు నియోజకవర్గన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై మాట్లాడే నైతిక అర్హత కూసుకూంట్ల ప్రభాకర్ రెడ్డి ఏం మాత్రం లేదన్నారు. రాజగోపాల్ రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచాడు అని అన్నారు. మునుగోడు నియోజకర్గంలో అధికారుల బదిలీలకు డబ్బులు తీసుకున్న హీన చరిత్ర కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిదని అన్నారు. కంపెనీల దగ్గర కమీషన్లు తీసుకోని కాలుష్యాన్ని ప్రజలపై వదిలిన నువ్వు రాజగోపాల్ రెడ్డి పై విమర్శించే అర్హత లేదన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ ఎంపీపీ బుజ్జీ, గ్రామశాఖ అధ్యక్షుడు జక్కడి చంద్రరెడ్డి, దోనూరి జైపాల్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, బిక్షపతి నాయక్, ఏపూరి సతీష్, కోన్ రెడ్డి నర్సింహ్మా, తదితరలు పాల్గొన్నారు.

# ప్రజల ఆనవాయితీ అంశాలకు సిపిఐ మద్దతు



హుజూర్‌నగర్‌రూర ల్,మేజర్‌న్యూస్ః ప్రజల ఆనవాయితీ అంశాలకు సిపిఐ మద్దతు ఇస్తుందని పలువురు సిపిఐ నాయకులు అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముత్యాలమ్మ జాతరలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, మాజీ సిపిఐ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్‌రెడ్డి దంపతులు, ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీమ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు యల్లావుల రమేష్ పాల్గొడని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యమం, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ ముత్యాలమ్మ జాతర చూస్తుంటే సామాజిక, సాంస్కృతిక ప్రాంతీయ ఏకత్వం కనిపిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు జాతరలో పాల్గొనడం విశేషమని తెలిపారు. జాతరలో పాల్గొనడం గొప్ప అనుభూతి పొందినట్లు వారు తెలిపారు.

# ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముత్యాలమ్మ జాతరలో ఆయన ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు సైదిరెడ్డిని శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరీష్, మఠంపల్లి మండల అధ్యక్షులు వెంకటశివ పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్పోరేట్, మతోన్మాదుల ప్రయోజనాల కోసం దేశ ప్రజానీకాన్ని, కార్మిక వర్గాన్ని మోసం చేస్తుందని సిఐటియూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సిఐటియూ అనుబంధ ఇటుకల త యారీ కార్మికుల సమావేశం సతీష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి అనుసరించే విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో వీరస్వామి, శ్రీను, బాలు, శివపార్వతి పాల్గొన్నారు.

# వైద్య శిభిరాలు ఏర్పాటు అభినందనీయం

మోటకొండూర్, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యం దృష్ట్య ఉచిత నేత్ర వైద్య శిభిరం నిర్వహించడం అభినందనీయమని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమండ్ల శ్రీనివాస్, భాస్కరుని రఘునాథరాజు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీ నేత్రాలయం కంటి ఆసుపత్రి, లేజర్ సెంటర్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ప్యాకో, లాసిక్ రిప్రాక్టివ్ సర్జన్ కంటి వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీనివాస్ 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అందులో 40 మందికి కంటి ఆపరేషన్ 20 మందికి కళ్ళజోళ్లు అవసరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మధు, తండు పాండురంగయ్య గౌడ్, బుగ్గ కొమురయ్య, వంగాల మల్లేష్ గౌడ్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల పండుగ

## – అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు







హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : పట్టణంలో పెద్ద ముత్యాలమ్మ జాతర ఆదివారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి చేరుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు.మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. జాతరలో భాగంగా అమ్మవారికి కోళ్లు, మేకపోతులు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందచేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం జరిగింది. జాతరలో ఎలాంటి అవాంఛీనయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

**చౌటుప్పల్ :** చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మార్కండేయ నగర్ నందు శ్రావణ



మాసం పురస్కరించుకోని ఆదివారం శ్రీ ఈశాన్య ముత్యాలమ్మ అమ్మవారికి శ్రీ శివభక్త మార్కండేయ దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో, ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తివచనం, పుష్పఅర్చన చేసి తోలుత బోనం అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావనబుుషి, బడుగు మాణిక్యం, బడుగు అక్ష్మయ్య, గోశిక వినయ్ కుమార్, గోశిక పురుషోత్తం, బడుగు జయప్రకాష్, గోశిక బాలనర్సింహ దేవాస్థాన కమిటీ సభ్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు, పద్మశాలి యువజన సంఘం కార్యవర్గం, పూరప్రముఖులు పాల్గోన్నారు.

చౌటుప్పల మండల పరిధి చింతలగూడెం గ్రామంలో శ్రావణ మాసం పురస్కరించుకోని శ్రీ ముత్యాలమ్మ బోనాలు గ్రామ ప్రజలు అమ్మవారికి సమర్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గోన్నారు.



**గరిడేపల్లి :** మండలంలోని పొనుగోడు గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. భక్తులు గ్రామందేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలు, పట్టువస్త్రాలు చెల్లించి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామపెద్దలు మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకుందాం

## జిల్లాలో కొత్త ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటును స్వాగతిస్తున్నాం

## తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఆదివారం కోదాడ పట్టణంలో జిల్లా అధ్యక్షుడు ధనమూర్తి నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో కొత్త ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటును స్వాగతిస్తున్నామని ఆ పాఠశాలలను ఇరుకైన గదుల్లో కాకుండా ఆకర్షణీయమైన భవనాలలో ప్రారంభించాలన్నారు. దేశంలోనే విద్య ప్రవేటికరణలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉన్నదని, ప్రపంచంలో ఏ అభివృద్ధి చెందిన దేశంలో చూసుకున్న విద్య ప్రభుత్వరంగంలోనే కొనసాగుతుందన్నారు. మంచి ప్రతిభ ఉన్న అభ్యర్థులు ఉపాధ్యాయులుగా నియమించబడుతున్నారని, ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ బడులను నిలబెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నుండి అందరూ ప్రజాప్రతినిధులు అధికారులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివించాలన్నారు. మంచి ఉపాధ్యాయులను ప్రోత్సహించి పైరవీకారాలను దూరం పెట్టాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఎ. మంగ, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగమణి, జిల్లా అధ్యక్షులు ధనమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు వీరారెడ్డి, కోదాడ డివిజన్ అధ్యక్షులు వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వీరబాబు, కోశాధికారి ఖాజామియా, రామమూర్తి,వేంకటేశ్వర రెడ్డి, వెంకట నారాయణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతపూరి తండాలో వైభవంగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా శ్రీకృష్ణ అష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కురుమేడు గ్రామంతో పాటు గొల్లపల్లి, ప్రశాంత్ పూర్ తండాలో శ్రీకృష్ణ అష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. వేడుకలో బాలగోపికలు, చిన్నారులు కృష్ణుడి వేషధారణలో అలరించగా, ఉట్టి కొట్టె కార్యక్రమం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అనంతరం వేషధారణ పోటీలు మరియు ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. భక్తులందరికీ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేతావత్ గోవర్ధన్‌నాయక్, కేతావత్ రవీందర్, కేతావత్ లక్ష్మణ్, ఇస్లావత్ రాంచందర్, కేతావత్, నారాయణ, మాజీ సర్పంచ్ కేతావత్ బంగారి, జగన్‌నాయక్, కిషన్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషి చేద్దాం




మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామ సిపిఎం పార్టీ నాయకురాలు బహుదొడ్డి రామారావు సతీమణి బహుదొడ్డి స్వరాజ్యం ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె అంతిమయాత్ర అనంతరం గ్రామపంచాయతీ దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం తదానంతరం జరిగిన పోరాటంలో కొక్కిరేణి గ్రామం ప్రముఖమైన పాత్ర పోషించిందని వారన్నారు. కొక్కిరేణి గ్రామంలో ధనిక రైతు కుటుంబానికి చెందిన బహుదొడ్డి స్వరాజ్యం సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన కొనియాడారు. బహుదొడ్డి రామారావు కుటుంబం పైన అనేక రకాల నిర్బంధాలు జరిగినప్పటికీ పార్టీ అభివృద్ధి కోసం మొక్కవోని ధైర్యంతో కృషి చేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు బహుదొడ్డి స్వరాజ్యం కొక్కిరేణి గ్రామ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె.సైదా మిట్ట కడుపుల ముత్యాలు, వట్టెపు సైదులు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, సిపిఎం మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ సాంబయ్య, ములకలపల్లి సైదులు, వట్టెపు చిన్న సైదులు,మామిడి గురుమూర్తి, మామిడి లింగయ్య, తదితరులు పాల్గొని జోహార్ అర్పించారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకై 25న హైదరాబాద్

# ఇందిరాపార్క్‌లో ఆర్.కృష్ణయ్య సత్యాగ్రహ దీక్ష

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమ్మలకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే కార్యక్రమంలో భాగంగా ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఇందిరాపార్క్‌లో సత్యాగ్రహ దీక్ష కు మద్దతుగా బీసీలు హైదరాబాద్‌కి తరలిరావాలని కోరుతూ మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం నాయకులతో కలిసి మాట్లాడుతున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీ లు నిత్యం బీసీ జపం చేస్తూ బీసీలపై కపట ప్రేమ చూపుతూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు రాజకీయ పార్టీలకు బీసీలపై ప్రేమ ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీ బీసీలకు అవకాశం ఇస్తారో వేచి చూడాలని ఆయన అన్నారు బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్న రాజకీయ పార్టీలకు బీసీలే ఒక రాజకీయ శక్తిగా ఎదిగే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు కాబట్టి ఆర్.కృష్ణయ్య నిత్యం బీసీల కోసం 50 సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు ధర్నాలు రాస్తారోకాలు చేసి 70 సంవత్సరాల వయసులో కూడా బీసీల కోసం దీక్షకు పూనుకున్నందుకు బీసీలంతా మద్దతుగా 25న ఊరుకో బండితో హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో జరిగే సత్యాగ్రహ దీక్షకు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలకల మురళి యాదవ్, గంగాధర్, రాయంచు నరసింహ, నరేష్, సతీష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# పిడుగుపాటును గుర్తించే 'దామిని' యాప్




నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ ః ప్రస్తుతం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురు స్తున్నాయి. ఇలాంటి సమయంలో ఏదో ఒకచోట పిడుగులు పడతాయి. తద్వారా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లుతోంది. ఎక్కువగా పశువుల కాపర్లు, పంట పొలాల్లో పనిచేసే వారు, కూలీలు పిడుగు పాటుతో ప్రాణాలు కోల్పోతున్నారు. మూగజీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల కుమురం భీం జిల్లాలోని కౌటాల మండలంలో ఒకరు, తిర్యాణి మండలంలో ఏడు పశువులు పిడుగుపాటుకు గురై చనిపోయాయి. అయితే కొన్ని ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే చాలా వరకు మరణాలను నియంత్రిచొచ్చు. ఈ మేరకు కేంద్ర భూవిజ్ఞాన మంత్రిత్వ శాఖ 'దామిని' యాప్ రూపొందించింది. ఎలా పని చేస్తుంటే.. పిడుగు పడే సమాచారాన్ని దామిని, వజ్రపాత్ యాప్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. చరవాణిలో ప్లే స్టోర్‌లో దామిని యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇందులో తెలుగుతోపాటు పలు భాషలు సైతం అందుబాటులో ఉన్నాయి. ఈ యాప్ వినియోగదారుడు ఉన్న 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగులు పడే అవకాశం ఉంటే ముందుగానే అలర్ట్ చేస్తుంది. ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో గుర్తించి మూడు రంగుల సంకేతాలతో హెచ్చరికలు జారీ చేస్తుంది. వర్షం పడే సమయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి. ఎత్తైన కొండ ప్రాంతాలు, పొడవైన చెట్లు, సెల్‌ఫోన్ టవర్లు, విద్యుత్తు, టెలిఫోన్ స్తంభాలు, బహిరంగ ప్రదేశాల్లో పిడుగులు అధికంగా పడే అవకాశాలుంటాయి. ఆకాశంలో ఉరుములు, మెరుపులు కనిపించిన వెంటనే ఇళ్లలోకి వెళ్లాలి. చెట్ల కింద, సమూహంగా ఉండొద్దు. బహిరంగ ప్రదేశంలో ఉంటే నిటారుగా నిల్చోవద్దు, నీరున్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి, విద్యుత్తు పరికరాలు వినియోగించొద్దు, శరీరానికి షాక్ తగిలినట్లు, వెంట్రుకలు నిటారుగా ఉన్నట్లు అనిపిస్తే పిడుగు పడే అవకాశం ఉందని భావించాలి, హెచ్చరికలు ఇలా : ఎరుపు : 7 నిమిషాల్లో, పసుపు : 14, నీలం : 21.

# బాల్య మిత్రులు ఆర్థిక సహాయం



పెన్‌పహడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో అనంతారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు అనంతారం గ్రామానికి చెందిన రామిడి రంగారెడ్డి లేట్, కొట్టు జయమ్మ దంపతుల కుమారుడు రామిడి లక్ష్మారెడ్డికి రూ.50,000/-లు ఆర్థిక సహాయం అందించి పూర్వ విద్యార్థులు బాసటగా నిలిచారు. కొంత కాలంగా అనారోగ్యంతో భాధపడుతున్నాడు. స్థోమతకు మించి సుమారు ఏడు లక్షల రూపాయలు ఇప్పటికి ఖర్చు అయినవి. ఇంకా చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళుతున్నారు. వీరి అర్థిక పరిస్థితి బాగలేని కారణంగా దయగల దాతలు దయార్థ హృదయంతో స్వచ్ఛదంగా ఎవరికి తొచినంతగా వారు ఆర్థిక సహాయం అందించి అదుకోగలరని ప్రార్థన. రామిడి ఝాన్సీ భర్త లక్ష్మారెడ్డి ఫోన్ పే నెంబర్‌కు 8179255343 ఆర్థిక సహాయం పంపగలరని మనవి. ఈ కార్యక్రమంలో షేక్ హుస్సేన్, ఐతరాజు సాగర్, బైరెడ్డిమట్టారెడ్డి, దండెంపల్లి భాస్కర్, షేక్ ఇమాంపాష, గుడిపుడి నరేష్, షేక్ జానిపాష, రాచూరి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉస్మానియా మెడికల్ కాలేజ్ 2005 బ్యాచ్‌కి చెందిన వైద్య విద్యార్థులు 2010లో వైద్య గర్జన ద్వారా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. మరల ఆ జ్ఞాపకాలని గుర్తు చేస్తూ శనివారం 2005 బ్యాచ్ రీ యూనియన్ సందర్భంగా డాక్టర్. దుర్గా కిరణ్ ఆధ్వర్యంలో ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్య గర్జన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ బొంగు రమేష్ 2005 బ్యాచ్ వైద్య గర్జన ఉద్యమ నాయకులైన డాక్టర్. కుమారస్వామి, డాక్టర్ వంశీకృష్ణను ఘనంగా సన్మానించారు. ఉద్యమ స్మృతులను గుర్తు చేసుకుని నాయకులు భావోద్వేగానికి లోనయ్యారు. రాష్ట్ర పునర్నిర్మాణం లో కూడా ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తామని ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో 2005 బ్యాచ్ వైద్య విద్యార్థులు డాక్టర్ మంచాల. సందీప్ కుమార్, డాక్టర్ సుధీర్, డాక్టర్ నక్క శ్రీకాంత్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్. పవన్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నందు హాలియా పట్టణ వాస్తవ్యులు అక్షయ స్కూల్ డైరెక్టర్ కుర్ర బిక్షపతి యాదవ్-కరుణ కుమారుడు చంద్రకాంత్ యాదవ్- సంధ్య వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, బడుగుల నరేందర్ యాదవ్, చంద్రశేకర్ యాదవ్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితురాలికి అండగా నిలిచిన మిత్రులు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన అరుముళ్ల స్వాతి భర్త రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున విషయం తెలుసుకున్న తన తోటి చదువుకున్న 2010 బ్యాచ్‌కు చెందిన మిత్రులు వారికి తోచిన విధంగా సమకూర్చిన 40వేల రూపాయలను ఆదివారం ఆమెకు అందజేశారు. తమ స్నేహితురాలిని ఆపదలో ఆదుకుంటూ అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తన తోటి చదువుకున్న మిత్రులు దొంతరపల్లి ప్రవీన్ కుమార్ రెడ్డి, గంగరి శ్రీనివాస్, నాక్కిర్తి హరిబాబు, గోపనపల్లి రాజశేఖర్, పొట్ట రాజేష్, పొట్ట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా మైల నరసింహ



చిట్యాల, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మైల నర్సింహను బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా మైల నరసింహ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ పెట్టిన బాధ్యతలను శక్తివంచన లేకుండా కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరినీ కలుపుకుని సమన్వయం చేస్తూ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

# డ్రైవర్ల వేతనాలు పెంచడంతో హర్షం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల రైస్ మిల్లు, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ నూతన వేతన ఒప్పందం చేసి, నెలసరి వేతనాలు యాజమాన్యం పెంచడం పట్ల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. చిట్యాలలో ఆదివారం నాడు రైస్ మిల్ లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)కు, రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ మధ్య చర్చలు జరిపి నూతన ఒప్పందం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లారీ డ్రైవర్లకు నెలకు 2250 రూపాయలు ఉన్న వేతనాలపై అదనంగా ఇవ్వడానికి యజమానులు అంగీకరించినట్లు నగేష్ తెలిపారు. లారీ డ్రైవర్లకు ప్రస్తుతం ఉన్న రేట్లపై భత్తా నాన్ లోకల్ ట్రిప్పుకు 30 రూపాయలు, లోకల్ ట్రిప్పుకు 20 రూపాయలు అదనంగా ఇవ్వడానికి మిల్లు యజమానులు పెంచినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ తరపున చిట్యాల అధ్యక్షులు హన్మంతు, కార్యదర్శి పోలా పెద్దయ్య యజమానుల సంఘం నాయకులు పందిరి శ్రీనివాసులు ఉండగా, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మధ్యవర్తిగా వ్యవహరించగా, లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొన్ రెడ్డి నరసింహ, కొత్తపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. లారీ డ్రైవర్ల వేతనాలు పెంచడానికి అంగీకరించిన రైస్ మిల్లు యజమానులకు నగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ నల్లగొండ జిల్లా కోశాధికారిగా కాసాల జనార్ధన్ రెడ్డి



చండూర్, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా కమిటీలో చం దూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన కాసాల జనార్ధన్ రెడ్డిని జిల్లా కోశాధికారిగా నియమించిన సందర్భంగా జనార్ధన్ రెడ్డి స్థానిక చండూరు కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా కోశాధికారిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.గంగిడి మనోహర్ రెడ్డి అలాగే జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి, నా నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, బూత్ స్థాయిలో పార్టీని బలో పేతం దిశగా పనిచేస్తూ, నిరంతరం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారం లోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.